క్లుప్తంగా

సీఎంకు కృతజ్ఞతలు



మాట్లాడుతున్న సలీమ్

నెల్లూరు(వేదాయపాళెం): ముస్లింలతో పాటు నూర్‌బాషా, దూదేకులకూ షాదీతోఫా కింద రూ.లక్షను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓను జారీ చేయడంపై నూర్‌బాషా, దూదేకుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సలీమ్ హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. తమ సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు.

అలరించిన సంగీత, నృత్యోత్సవం



నెల్లూరు(బృందావనం): పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ హాల్లో సంగీత, నృత్యోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రీన్ ఫోర్స్ ట్రస్ట్, కృష్ణ కల్చరల్స్ ఈవెంట్స్ నిర్వాహకుడు కృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. పోటీలకు 50 మందికి పైగా చిన్నారులు హాజరయ్యారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు, అనూరాధ, నాగరాజు, మురళీకృష్ణ, మురళీమోహన్‌రాజు, పేరూరి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఆటోనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ జ్యోతినగర్ ఫీడర్‌లో గల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సోమవారం ఉండదని నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జ్యోతినగర్, టీచర్స్‌కాలనీ, వేదాయపాళెం, రైల్వేరోడ్డు, త్యాగరాజనగర్, తదితర ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలి

నెల్లూరు(బృందావనం): వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అధికారులు చర్యలు చేపట్టాలని ముస్లిం యూత్ సేవా జిల్లా అధ్యక్షుడు ఖాలిద్ కోరారు. ఈ మేరకు పెద్దబజార్‌లోని అబ్బాస్ అలీ ఖాన్ మసీదు స్థలం వద్ద ఆదివా రం ఆయన మాట్లాడారు. మసీదు స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారని ఆరోపించారు.

రిజర్వేషన్లను పునరుద్ధరించరూ..



రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు

నెల్లూరు (టౌన్): పదోన్నతుల్లో రిజర్వేషన్లను పునరుద్ధరించాలని బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ కోరారు. దర్గామిట్టలోని మున్సిపల్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యాచ్ ఆఫ్ లా రూల్‌ను వెంటనే విరమించుకోవాలని కోరారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నాగేంద్రకుమార్, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల వార్డెన్ల రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు రఘురామయ్య, బీటీఏ వ్యవస్థాపకుడు రమణయ్య, ఎల్ఐసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేత ప్రసాద్, బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్ కొండలరావు, ఆర్‌యూపీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజమనోహర్, తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త చూపిన సన్మార్గంలో పయనించాలి



నెల్లూరు(బృందావనం): కోటమిట్టలోని యూసుఫియా మసీదు సెంటర్‌లో ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని మహారాష్ట్రలోని అకోలాకు చెందిన చిష్తి అల్‌ఖాద్రీ అష్రఫీ సాహెబ్ దామత్ బర్కాతహు జలాలాబాద్ షరీఫ్ డాక్టర్ మొహ్మద్ రఫీఖ్ ఆలం హుస్సేనీ నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో పయనించాలని కోరారు. కోటమిట్టలోని అంజుమన్ ఎ హుస్సేనియా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

గిరిజన పల్లెబాట విజయవంతం కావాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగ ఆధ్వర్యంలో చేపట్టనున్న గిరిజన పల్లెబాట కార్యక్రమం విజయవంతం కావాలని ఎంపీ, పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి కాంక్షించారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను నగరంలోని తన నివాసంలో ఎంపీ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి మాట్లాడారు. నియోజకవర్గంలోని 26 డివిజన్లు, 18 పంచాయతీల్లో గిరిజన పల్లెబాట కార్యక్రమాన్ని ఈ నెల 25 నుంచి వచ్చే నెల 19 వరకు నిర్వహించనున్నామని వివరించారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, ఎస్టీ సెల్ సభ్యులు పాల్, రాహుల్, రాము, కిషన్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం — అన్నీ తానై సేవలు..

నెల్లూరు రూరల్: కందమూరు సచివాలయ పరిధిలో వలంటీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న అనూషా కరోనా సమయంలో పలువురికి అన్నీ తానై సేవలను అందించారు. పింఛన్లతో పాటు పలు సేవలను సకాలంలో అందించారు. లాక్‌డౌన్ వేళ పలువురికి నిత్యావసర సరుకులతో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.వెయ్యిని పంపిణీ చేశారు. కరోనాపై అవగాహన కల్పించి ఎంతో మందిని కాపాడటంలో చొరవ చూపారు. ఈమె సేవలకు పలువురు సలామ్ చేస్తున్నారు.



పింఛన్‌ను అందజేస్తున్న వలంటీర్ అనూషా

“ మాకు అండగా ఉంటున్నారు



లాక్‌డౌన్‌ను ప్రకటించాక ఆర్థికంగా చాలా ఇబ్బందుల పడ్డాం. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.వెయ్యిని మా వలంటీర్ అనూషా ఇంటికొచ్చి ఇచ్చారు. ఇదే కాకుండా ఏ అవసరమొచ్చినా మాకు అండగా ఉంటున్నారు. మా వలంటీర్ సేవలను మరువలేం. – జ్యోతి, కందమూరు

సంచార జాతుల అభివృద్ధికి తోడ్పాటునందించాలి



మాట్లాడుతున్న మోహన్‌రావు

నెల్లూరు(బృందావనం): సంచార జాతుల అభివృద్ధికి తోడ్పాటునందించాలని సంచారజాతుల అభివృద్ధి మండలి, మేదరి సంఘ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు కోరారు. సుబేదారుపేటలోని సంఘ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. సంఘ గౌరవాధ్యక్షుడు ప్రభాకర్, సభ్యులు విజయకుమార్, సుబ్రహ్మణ్యం, సుధాకర్, శ్రీనివాసులు, ప్రభాకర్, కేతా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధన దిశగా విద్యార్థులు అడుగులేయాలి



విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రదానం

నెల్లూరు(బృందావనం): విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, ఆ దిశగా విద్యార్థులు అడుగులేయాలని పొగాకు బోర్డు కార్యదర్శి అద్దంకి శ్రీధర్ పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన 136 మంది గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను నెల్లూరు జిల్లా గౌడ కల్లు గీత పారిశ్రామికుల సంఘం, కోసూరు గోవిందయ్య గౌడ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో పురమందిరంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సివిల్స్‌లో తాను పడిన శ్రమను, సాధించిన మార్కులను వివరించారు. ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ జాయింట్ ఎండీ శివప్రసాద్, ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కోసూరు రాజశేఖర్, ట్రస్ట్ అధ్యక్షుడు తోట ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ డాక్టర్ కట్టా రామ్మోహన్‌రావు, గౌడ సంఘ నేతలు జానా రామచంద్రయ్య, రావుల దశరథరామయ్య, నాయుడు రామ్‌ప్రసాద్, డాక్టర్ బడుగు కృష్ణమూర్తి, రావుల లావణ్య, గౌడ సేవా సమితి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి నడవడి ముత్యంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బ్యాడ్మింటన్ పోటీలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జిల్లా, రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు సంబంధించిన క్రీడాకారులను ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని అండర్ – 11, 13, 15, 17, 19 మెన్స్, ఉమెన్స్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో 280 జట్లు హాజరయ్యారని చెప్పారు. ఒక్క షార్ కేంద్రం నుంచే 38 జట్లు పోటీల్లో పాల్గొనడం శుభపరిణామమని తెలిపారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవంలో బ్యాడ్మింటన్‌ను చేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి అండర్ – 17 బ్యాడ్మింటన్ పోటీలను నెల్లూరులో ఈ నెల 22 నుంచి 26 వరకు నిర్వహించనున్నామని వెల్లడించారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ యతిరాజ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి నిమ్మల వీరవెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మద్దిపాటి ప్రసాద్ రావు, సభ్యులు తాళ్లపాక ప్రసాద్, రామ్మోహన్ రావు, కోచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పోరు యాత్ర ప్రారంభం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): మద్యం, మత్తు పదార్థాలను నిషేధించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన పోరుయాత్రను ఆదివారం ప్రారంభించారు. వెంకటేశ్వరపురం సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాది జక్కా శేషమ్మ మాట్లాడారు. మద్యం, మత్తు పదార్థాలతో జీవితాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని, వీటిని నిషేధించేలా మహిళలకు చైతన్యం కల్పించడమే యాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మూడు రోజుల పాటు యాత్ర కొనసాగనుందని చెప్పారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ, కమిటీ సభ్యులు మున్వర్ సుల్తానా, శంషాద్‌బేగం, పద్మ, ప్రమీల, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌కు వైద్య పరీక్షలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలో ని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మెగా మెడికల్ క్యాంపును చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్, ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. వాకర్స్‌కు బీపీ, షుగర్‌తో పాటు పలు వైద్య పరీక్షలను జనరల్ ఫిజీషియన్ శ్రీధర్‌రెడ్డి, గైనకాలజిస్ట్ స్వర్ణముఖి చేపట్టారు. చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధినేత రమేష్, ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తలపనేని హరిబాబు, కార్యదర్శి బిరదవోలు రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి నజీర్ అహ్మద్, ట్రెజరర్ నలబోలు బలరామయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఇండస్ట్రియల్ పాలసీని అమలు చేయాలి



మాట్లాడుతున్న శంకరయ్య

నెల్లూరు(వేదాయపాళెం): బీసీ యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడంతో పాటు బీసీ ఇండస్ట్రియల్ పాలసీని అమలు చేయాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య కోరారు. అయ్యప్పగుడి సమీపంలోని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ఉద్యోగుల పదోన్నతుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. నేతలు ప్రసాద్, లీలామోహన్, శ్రీనివాసరావు, శివాజీ, శ్రీనివాసులు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ముంపు వాసులకు ఉద్యోగాలు కల్పించాలని వినతి



మంత్రి అంబటికి వినతిపత్రమిస్తున్న రమేష్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): కండలేరు జలాశయ ముంపు ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించాలని బీజేపీ నేత మిడతల రమేష్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు వినతిపత్రాన్ని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో ఆదివారం అందజేశారు. కండలేరు ముంపు వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు.

బాలల ఆశ్రమానికి విరాళం



నెల్లూరు రూరల్: అల్లూరులోని శరత్ బాలల ఆశ్రమానికి రూ.88,616 విరాళాన్ని జెడ్పీ వాకర్స్ అసోసియేషన్, ఎస్‌బీఐ పింఛనర్ల ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. జెడ్పీ వాకర్స్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ గవర్నర్ మెట్టు సుధాకర్‌రెడ్డి, కృష్ణయ్య, రాజగోపాల్, ప్రసాద్, హరిసుధ, ఎస్తేరురాణి, గిరిజ, హర్షవర్ధిని, తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి అమ్మవారి సేవలో..



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ రత్నం జయరామ్, ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి స్వాగతం పలికారు. గూడంశెట్టి దొరబాబు, సునీల్, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(వేదాయపాళెం): పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేసేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నామని నాయీబ్రాహ్మణ ఎంప్లాయీస్ సొసైటీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేలూరు రంగారావు, వినుకొండ వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ దరఖాస్తులను నవాబుపేటలోని వీరరాఘవయ్య నాయీబ్రాహ్మణ కల్యాణ మండప కార్యాలయంలో ఈ నెల 25లోపు అందజేయాలని కోరారు. వివరాలకు 94404 25241, 99633 24585 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

డివిజన్ అభివృద్ధే ధ్యేయం

నెల్లూరు(బారకాసు): డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నానని 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి పేర్కొన్నారు. డివిజన్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి మాగుంట లేఅవుట్లోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఆమె పర్యటించారు. అనంతరం డివిజన్లోని స్థానిక పెద్దలతో సమావేశమై అభివృద్ధి పనుల విషయమై చర్చించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి మొయిళ్ల సురేష్‌రెడ్డి, నేతలు శ్రీధర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేవకు అవకాశమివ్వరూ..

నెల్లూరు(బృందావనం): బారాషహీద్ దర్గాలో ఈ నెల 29 నుంచి నిర్వహించనున్న రొట్టెల పండగలో సేవ చేసేందుకు నూర్‌బాషా ముస్లింలకు అవకాశం కల్పించాలని నూర్‌బాషా ముస్లిం సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు, బారాషహీద్ దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు కాలేషా కోరారు. ఈ మేరకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి నగరంలోని ఆయన కార్యాలయంలో వినతిపత్రాన్ని ఆదివారం అందజేశారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీమ్, సభ్యులు మొహ్మద్, కాలేషా, హుస్సేన్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

దొంగకు దేహశుద్ధి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): పట్టపగలు ఓ ఇంట్లోకి దూరి దొరికిన కాడికి వస్తువులను పట్టుకొని పారిపోతుండగా స్థానికులు గుర్తించి దేహశుద్ధి చేసిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు.. వెంకటేశ్వరపురంలోని పెట్రోల్ బంక్ గుంట ప్రాంతంలో ఓ ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించాడు. గ్యాస్ స్టౌ, సిలిండర్‌ను తీసుకెళ్తుండగా స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు.

వంతెన పైనుంచి పడి యువకుడి మృతి



నెల్లూరు(క్రైమ్): వంతెన పైనుంచి పడి యువకుడు మృతి చెందిన ఘటన బుజబుజనెల్లూరు – పడారుపల్లి జాతీయ రహదారిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఘటనలో యువకుడి తలకు తీవ్రగాయమై మృతి చెందారు. యువకుడు సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయస్సు కలిగి నలుపు రంగు ఫుల్ హ్యాండ్స్ టీషర్టు, షార్ట్‌ను ధరించి ఉన్నారు. కాళ్లకు ఇనుప గొలుసులు బేడీల్లా వేసి ఉన్నాయి. యువకుడ్ని ఎవరైనా నిర్బంధించారా.. లేదా మతిస్థిమితం లేకపోవడంతో కాళ్లకు బేడీలు వేశారాననే అంశం తెలియరాలేదు. యువకుడి మృతిపై వేదాయపాళెం పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి వివరాలు లభ్యం కాలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ముస్లిం సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడిగా షబ్బీర్‌బాషా

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఆంధ్రప్రదేశ్ ముస్లిం సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడిగా షబ్బీర్‌బాషా ఎన్నికయ్యారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రఫీ, కార్యదర్శి మీర్‌సాబాబు ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ఎన్నికలను దర్గామిట్టలోని జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా ఆరిఫ్, ప్రధాన కార్యదర్శిగా కరిముల్లా, సహాయ కార్యదర్శిగా ముజహర్, జిల్లా గౌరవాధ్యక్షులుగా ముఫ్తీ ఖలీల్, యూత్ అధ్యక్షుడిగా ఫైజల్‌బాషా, మహిళా అధ్యక్షురాలిగా రేష్మ ఎన్నికయ్యారు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
న్యాయాధికారులకు, సహచర న్యాయవాదులకు మా కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
S. మురళీకృష్ణ B.Tech., LLB.,
H.No. 25-3-232, 4th Street, Netaji Nagar, Podalakur Road, A.K. Nagar Post, Nellore. Cell : 62812 83584

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయశాస్త్ర నిపుణులకు మరియు సహచర న్యాయవాదులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
Yellasiri Muralidhar Reddy, President
YSRCP Dist. Legal Cell - Nellore Dist.
Cell : 9849447010, 7013167153
email : yellasirimuralidhar@gmail.com

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, నాయశాస్త్ర నిపుణులకు మరియు నా సహచర న్యాయవాదులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు...
అంకిరెడ్డి జనార్దన్ B.Com., LL.M., Advocate
Office Adress
MF Complex Upstairs
2nd Floor, Ramesh Reddy Nagar, Nellore. Cell : 97012 45345

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
న్యాయాధికారులకు, సహచర న్యాయవాదులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
Dr. RAPARLA CHANDRASEKHAR
Chartered Engineer (India)

ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయశాస్త్ర నిపుణులకు మరియు నా సహచర న్యాయవాదులకు ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
చింతగుంట శ్రీనివాసులు, B.A., L.L.B.,
Advocate. 99498 15209
లస్సీ సెంటర్ ఎదురుగా, G.V.S. కాంప్లెక్స్, గాంధీబొమ్మ, ట్రంకు రోడ్డు, నెల్లూరు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
సామాన్య మానవుడికి న్యాయం జరిగేటట్లుగా తమ సేవలను అందించుచున్న న్యాయవాదులకు మరియు న్యాయశాస్త్ర నిపుణులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు...
D. Phani Ratnam, B.Com., BL
Advocate
Ex. President, Nellore Bar Association
Nellore- 9440276425

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయశాస్త్ర నిపుణులకు మరియు నా సహచర న్యాయవాదులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
B.Sreenivasan Advocate 94407 31009
Kala Mosque Buildings
Opp. Puntha Anotony Church
Fathekhanpet, Nellore

ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
సామాన్య మానవుడికి న్యాయం జరిగేటట్లుగా తమ సేవలను అందించుచున్న న్యాయవాదులకు,న్యాయశాస్త్ర నిపుణులకు ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
జల్లి పద్మాకర్, B.A., BL
Advocate
రామలింగాపురం, ముత్యాలపాళెం, నెల్లూరు. సెల్: 94402 76270

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
సామాన్య మానవునికి న్యాయం జరిగేటట్లుగా తమ సేవలను అందించుచున్న తోటి న్యాయవాదులకు మరియు న్యాయశాస్త్ర నిపుణులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
పువ్వాడి శంకరయ్య Advocate B.A., B.L.,
రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు. సెల్: 9849504485

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
M.M.UDDIN
B.COM., MBA., LLB., P.G.D.I.R.P.M(LLM)
ADVOCATE (C.A.T/L.C.L.T)
HIGH COURT OF ANDHRA PRADESH
Phone : 9290503786

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
దేశ ప్రజాస్వామ్య పరిరక్షణలో వెలకట్టలేని భూమిక పోషిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మరియు శాసనకర్తలకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు...
రామిరెడ్డి రోజారెడ్డి, Advocate
YSRCP లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్, నెల్లూరు-తిరుపతి-కడప